# ఉత్పత్తిదారుడు నిర్ణయించేది.. పరోక్ష పన్నులు కలిసుండేది




గ్రూప్-డి/ కోర్టు పరీక్షల ప్రత్యేకం

**ఎకానమీ**

- అర్థశాస్త్రం అనేది వస్తువులు, సేవల ఉత్పత్తి, పంపిణీ, వినిమయం, వినియోగంపై దృష్టి సారించే ఒక సామాజిక శాస్త్రం.
- మానవుడి కోరికలను, అవసరాలను తీర్చగలిగే శక్తి ఉన్న వస్తువులు, సేవలు పొందడం కోసం వ్యక్తులు, సంస్థలు, ప్రభుత్వాలు నిర్వహించే ఆర్థిక కార్యకలాపాల గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని అర్థశాస్త్రం అంటారు.
- అర్థశాస్త్రం సామాజిక శాస్త్రాలకు రాణి వంటిది.
- అర్థశాస్త్ర పితామహుడు –ఆడం స్మిత్
- సూక్ష్మ అర్థశాస్త్ర పితామహుడు –ఆల్ఫ్రెడ్ మార్షల్
- స్థూల అర్థశాస్త్ర పితామహుడు –జేఎం కీన్స్
- ఆధునిక అర్థశాస్త్ర పితామహుడు –జేఎం కీన్స్
- అర్థశాస్త్రంలో సూక్ష్మ అర్థశాస్త్రం, స్థూల అర్థశాస్త్రం అనే పదాలను మొదటగా 1933లో రాగ్నార్ ఫ్రిష్ ఉపయోగించారు.

**జాతీయాదాయం**

- ఒక దేశంలో, ఒక సంవత్సర కాలంలో ఉత్పత్తి అయిన అన్ని వస్తువులు, సేవల అంతిమ ద్రవ్య విలువే జాతీయ ఆదాయం.
- జాతీయ ఆదాయాన్ని లెక్కించడం వల్ల ఒక దేశ ఆర్థిక పరిస్థితులు అర్థమవుతాయి.

**జాతీయాదాయంలో ఇమిడి ఉన్న పదాలు**

**ఉత్పత్తి**

- మానవుల కోరికలను తీర్చగలిగే వస్తు, సేవలను సృష్టించడాన్ని ఉత్పత్తి అంటారు.

**ఉత్పత్తి కారకాలు**

- వస్తు సేవలను తయారు చేయడానికి ఉపయోగించిన ముడి పదార్థాలను ఉత్పత్తి కారకాలు లేదా ఉత్పత్తి సాధనాలు లేదా ఉత్పాదకాలు అంటారు.
- 21వ శతాబ్దంలో ఉత్పత్తి కారకాలను ఐదు రకాలుగా వర్గీకరించారు.
  1. భూమి, 2. శ్రమ, 3. మూలధనం, 4. వ్యవస్థాపన, 5. సాంకేతిక విజ్ఞానం

**భూమి**

- ఆర్థిక పరిభాషలో భూమి అంటే సహజ వనరులు అని అర్థం. ఉదా: భూమి సారవంతం, అడవులు, సహజ వాయువులు, వాతావరణ పరిస్థితులు, వర్షపాతం, శీతోష్ణస్థితి, ఖనిజాలు, ఖనిజ నూనెలు, సముద్రాలు, మహా సముద్రాలు మొదలైనవి. భూమికి చెల్లించే ప్రతిఫలం బాటకం.

**శ్రమ**

- ఆర్థిక పరిభాషలో చెప్పాలంటే శ్రమ అనేది శారీరక రూపంలోగాని, మానసిక రూపంలో గాని, సాంకేతిక రూపంలో గాని యజమానికి ద్రవ్య రూపంలో అందించే ప్రతిఫలం.
- వేతనాలతో అందించే శ్రమను శ్రామికులుగా గుర్తిస్తారు. శ్రామికులను జనాభా డివిడెండ్ అంటారు.

**మూలధనం**

- ఒక ఆర్థిక వ్యవస్థలో అవస్థాపన సౌకర్యాల ఏర్పాటు కోసం అవసరమైన నిధులను మూలధనం అంటారు.
- మూలధనానికి ప్రతిఫలంగా వడ్డీ చెల్లిస్తారు.

**వ్యవస్థాపన**

- భూమి, శ్రమ, మూలధనం ఇతర ముడి సరకులను సమకూర్చుకొని వస్తువు తయారు చేసి మార్కెటింగ్ చేసే యంత్రాంగాన్నే వ్యవస్థాపన అంటారు. వ్యవస్థాపకుడికి వచ్చే ప్రతిఫలాన్ని లాభం అంటారు.

**ఉద్యమదారుడు**

- వస్తువులను తయారు చేసి మార్కెట్‌ను సృష్టించుకున్న పారిశ్రామికవేత్తని ఉద్యమదారుడు అంటారు.

**సాంకేతిక విజ్ఞానం**

- ఆధునిక పద్ధతుల ద్వారా వస్తు సేవలను తయారు చేయడానికి ఉపయోగించే విజ్ఞానాన్ని సాంకేతిక విజ్ఞానం అంటారు.
- సాంకేతిక విజ్ఞానానికి ప్రతిఫలంగా 'రాయల్టీని' చెల్లిస్తున్నారు.

**వినియోగం**

- వినియోగదారుడు కోరికలను తీర్చుకోవడానికి పొందే వస్తు సేవలను వినియోగం అంటారు.

**వినిమయం**

- వస్తు, సేవల క్రయ విక్రయాలను వినిమయం అంటారు.

**పంపిణీ**

- ఉత్పత్తి కారకాలకు చెల్లించే ప్రతిఫలాలను పంపిణీ అంటారు.

**ప్రాథమిక ధర**

- ఉత్పత్తి చేసిన వస్తు సేవలకు ఉత్పత్తిదారుడు నిర్ణయించే ధరను ప్రాథమిక ధర అంటారు.

**మార్కెట్ ధర**

- వినియోగదారుడు వస్తు సేవలను ఏ ధరతో కొనుగోలు చేస్తాడో దాన్ని మార్కెట్ ధర అంటారు. దీన్నే అంతిమ ధర అంటారు.
- ఇందులో పరోక్ష పన్నులు కలిసి ఉంటాయి. సబ్సిడీలు తొలగించబడి ఉంటాయి.

**ద్రవ్యోల్బణం**

- సాధారణ ధరల స్థాయిలో నిరంతర పెరుగుదల రేటును ద్రవ్యోల్బణం అంటారు.

**ప్రతి ద్రవ్యోల్బణం**

- సాధారణ ధరల స్థాయిలో నిరంతర తగ్గుదల రేటును ప్రతి ద్రవ్యోల్బణం అంటారు.

**ఒక దేశ నివాసితులు**

- ఒక దేశీయ వ్యక్తులు (దేశం లోపల గాని, దేశం వెలుపల గాని) నిర్మించే ఆర్థిక ఆసక్తులను ఆ దేశంపై కనపరిచేవారినే దేశీయ నివాసితులుగా పేర్కొంటారు.

**దేశీయ భూభాగం**

- దేశీయ భౌగోళిక సరిహద్దులతో కూడిన ప్రాంతాన్నే దేశీయ భూభాగం అంటారు.
- దీనిలో ప్రాదేశిక జలాలు, ఓడలు, చమురు, బావులు, విదేశాల్లో ఉన్న రాయబారులు కూడా భాగమే.
- దేశీయ భౌగోళిక సరిహద్దుల్లో జరిగే ఉత్పత్తిని దేశీయ ఉత్పత్తిగా పిలుస్తారు.

**అంతిమ వస్తువులు**

- మానవ కోరికలను ప్రత్యక్షంగా సంతృప్తిపరిచే వస్తువులను అంతిమ వస్తువులు అంటారు. అంటే అంతిమ ఉపయోగదారులకు అమ్మే వస్తువులను అంతిమ వస్తువులంటారు.
- అంతిమ ఉపయోగదారులు వినియోగదారులు కావచ్చు లేదా ఉత్పత్తిదారులు కావచ్చు.

**మధ్యంతర వస్తువులు**

- ఉత్పత్తి ప్రక్రియలో పాల్గొనే ఇతర వస్తువుల ఉత్పత్తికి దోహదపడే వస్తువులే మధ్యంతర వస్తువులు. వీటిని ఉత్పత్తిదారులు ఉపయోగిస్తారు.

**ఉదా:** గోధుమపిండి బ్రెడ్ తయారీలో ఉపయోగించినప్పుడు బ్రెడ్ విలువను పరిగణనలోకి తీసుకుంటారు. కానీ గోధుమ పిండిని కాదు.

**పరోక్ష పన్నులు**

- వస్తు సేవలపై విధించే పన్నులు, పన్ను భారాన్ని ఇతరులకు బదిలీ చేయవచ్చు.
- పన్ను తొలి భారం ఒకరిపై, తుది భారం మరొకరిపై బదిలీ అయ్యే పన్నును పరోక్ష పన్ను అంటారు. ఇది మార్కెట్ వస్తు ధరను పెంచుతుంది.

**సబ్సిడీలు**

- ప్రభుత్వం వస్తు సేవలను కొనుగోలు చేయకుండానే ఉత్పత్తి సంస్థలకు ఇచ్చే ఆర్థిక సాయం. దీని వల్ల ఉత్పత్తి వ్యయం కంటే తక్కువ ధరకు వినియోగదారులకు వస్తువులను అందించవచ్చు. ఇది మార్కెట్ ధరను తగ్గిస్తుంది.

**నికర పరోక్ష పన్నులు**

- పరోక్ష పన్నుల నుంచి సబ్సిడీలు మినహాయిస్తే వచ్చేవే నికర పరోక్ష పన్నులు.

**జీడీపీ అంతరం**

- ఆర్థిక వ్యవస్థ వనరులను సంపూర్ణంగా ఉపయోగించి ఉత్పత్తి చేయగల గరిష్ఠ ఉత్పత్తికి, వాస్తవంగా చేసిన ఉత్పత్తికి మధ్య తేడాను జీడీపీ అంతరం అంటారు.

**గ్రీన్ జీడీపీ**

- పర్యావరణ నష్టానికి జీడీపీని సర్దుబాటు చేస్తే దాన్ని గ్రీన్ జీడీపీ అంటారు.

**మిశ్రమ ఆదాయం**

- ఉత్పత్తి ప్రక్రియలో ఒకే వ్యక్తి శ్రమ, మూలధనం అందిస్తే వచ్చే ఆదాయాన్ని మిశ్రమ ఆదాయం అంటారు.

**పన్నులు**

- ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేయడానికి కావాల్సిన రాబడి కోసం సంస్థలు లేదా ప్రజల ఆదాయాలపై విధించేవి పన్నులు. ఇవి రెండు రకాలు.
  1. ప్రత్యక్ష పన్నులు 2. పరోక్ష పన్నులు
- వ్యక్తులు లేదా సంస్థల ఆదాయాలపై విధించిన పన్నును, ప్రభుత్వానికి నేరుగా చెల్లించే పన్నును ప్రత్యక్ష పన్ను అంటారు. ఉదా: ఆదాయపు పన్ను, కార్పొరేషన్ పన్ను, సంపద పన్ను, ఇంటి పన్ను మొదలైనవి. వస్తు సేవలపై విధించే పన్నులను పరోక్ష పన్నులంటారు.
- పన్ను తొలి భారం ఒకరిపై, తుది భారం మరొకరిపై పడుతుంది. పన్ను భారాన్ని బదిలీ చేసుకునే అవకాశం ఉంటుంది. ఉదా: అమ్మకపు పన్ను, సేవా పన్ను, కేంద్ర ఎక్సైజ్ సుంకం, కస్టమ్స్ డ్యూటీ, విలువ ఆధారిత పన్ను, ఉత్పత్తిపై పన్ను మొదలైనవి.
- పరోక్ష పన్నులు మార్కెట్ ధరల్లో భాగం కానీ ఉత్పత్తి కారక ఆదాయంలో భాగం కాదు. అంటే మార్కెట్ ఆదాయం నుంచి పరోక్ష పన్నులు తీసేస్తే ఉత్పత్తి కారకాలకు లభించే ఆదాయం వస్తుంది.

**మానవాభివృద్ధి సూచీ**

- ఒక దేశానికి నిజమైన సంపద ఆ దేశ ప్రజలే. కాబట్టి ఆ దేశ ప్రజల శ్రేయస్సును పెంపొందించేందుకు ఆయా దేశాల ప్రభుత్వాలు తమ దేశంలోని జాతీయ సంపదను ఏ విధంగా పంపిణీ చేస్తున్నాయో తెలిపే సూచీని మానవాభివృద్ధి సూచీ అంటారు.
- వివిధ దేశాల మానవాభివృద్ధి సూచీలను 1990 నుంచి ఐక్యరాజ్య సమితి విభాగమైన యూఎన్‌డీపీ ప్రతి ఏడాది ప్రకటిస్తుంది.
- మానవాభివృద్ధి సూచీని పాకిస్థాన్‌కు చెందిన ఆర్థికవేత్త మహబూబ్ ఉల్ హక్ తయారు చేశారు.
- ఇతడికి సహాయపడిన ఆర్థికవేత్త అమర్త్యసేన్.

**హెచ్‌డీఐని లెక్కించే విధానం**

- హెచ్‌డీఐ ని లెక్కించేందుకు 3 ప్రధాన అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. అవి..
  1. ఆరోగ్యం, 2. అక్షరాస్యత, 3. జీవన ప్రమాణం
- పై మూడు అంశాలకు కనిష్ఠ, గరిష్ఠ విలువలు నిర్ణయించి గుణ మాధ్యమం ద్వారా రాబడతారు. వచ్చిన విలువ ఆధారంగా ఆ దేశ ర్యాంకు నిర్ణయిస్తారు.
- హెచ్‌డీఐ సూచీ ఎప్పుడూ 0–1 మధ్య ఉంటుంది. దీన్ని బట్టి ఆయా దేశాలను తక్కువ మానవ అభివృద్ధి దేశాలు, మధ్యస్థాయి మానవ అభివృద్ధి దేశాలు, అత్యధిక స్థాయి మానవాభివృద్ధి దేశాలుగా విభజిస్తారు.

**హెచ్‌డీఐలో భారతదేశ ర్యాంకింగ్**

| సంవత్సరం | ర్యాంక్ |
|---|---|
| 2015 | 130 |
| 2016 | 131 |
| 2017 | 130 |
| 2018 | 130 |
| 2019 | 129 |
| 2020 | 131 |
| 2021–22 | 135 |
| 2022–23 | 134 |

- మానవాభివృద్ధి సూచీలో 2020లో నార్వే ప్రథమ స్థానంలో ఉంది. 2021–22లో స్విట్జర్లాండ్ మొదటి స్థానంలో నిలిచింది.
- మానవాభివృద్ధి సూచికలో గరిష్ఠ స్థాయి విలువ –1
- 2018 మానవాభివృద్ధి సూచిక ప్రకారం భారత సూచీ విలువ 0.642.
- 2019 మానవాభివృద్ధి సూచిక ప్రకారం భారత సూచీ విలువ 0.645.
- 2021–22 ప్రకారం సూచీ విలువ 0.633.
- ప్రస్తుతం 2022–23 మానవాభివృద్ధి సూచిక ప్రకారం భారత సూచీ విలువ 0.644
- ఇటీవల యూఎన్‌డీపీ విడుదల చేసిన మానవాభివృద్ధి నివేదిక 2023–24 ప్రకారం మొత్తం ప్రపంచంలో 193 దేశాల్లో భారత్ 134వ స్థానంలో 0.644 స్కోరును కలిగి ఉంది.
- మానవాభివృద్ధి నివేదిక 2024 ప్రకారం మొదటి ఐదు స్థానాలు కలిగిన దేశాలు.. స్విట్జర్లాండ్ (0.967), నార్వే (0.966), ఐస్‌లాండ్ (0.959), హాంగ్‌కాంగ్ (0.956), డెన్మార్క్ (0.952).
- మానవ అభివృద్ధి నివేదిక–2024 ప్రకారం చివరి స్థానం (193) కలిగిన దేశం –సోమాలియ.

**జాతీయ మానవాభివృద్ధి సూచీ**

- దేశానికి, రాష్ట్రాలకు సంబంధించిన జాతీయ మానవాభివృద్ధి రిపోర్టు భారత ప్రణాళిక సంఘం తొలిసారిగా 2001లో ప్రకటించింది.
- మానవాభివృద్ధి నివేదిక–2024లో భారత్ ర్యాంక్ 134. 0.644 స్కోర్‌ను కలిగి ఉంది.
- ఆయుర్దాయం 67.7 సంవత్సరాలుగా ఉంది.
- పాఠశాలలో చదివే సంభావ్యత గల సంవత్సరం– 12.6 సం.
- సగటున పాఠశాలలో చదివే సంవత్సరం –8.7 సం.

**2019 నివేదిక ప్రకారం (ఆరోగ్యం, విద్య, తలసరి ఆదాయం ప్రాతిపదికల ఆధారంగా)**

| స్థానం | రాష్ట్రం |
|---|---|
| 1 | కేరళ |
| 2 | చండీగఢ్ |
| 3 | గోవా |
| 22 | తెలంగాణ |
| 27 | ఆంధ్రప్రదేశ్ |
| చివర | ఛత్తీస్‌గఢ్ |

**జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్**

## విద్య, ఉద్యోగ సమాచారం

### వెక్టార్ కంట్రోల్‌లో...

**ఐసీఎంఆర్-వెక్టార్ కంట్రోల్ రీసెర్చ్ సెంటర్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 7
- పోస్టులు: అసిస్టెంట్, యూడీసీ, ఎల్‌డీసీ
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- వెబ్‌సైట్: www.vcrc.icmr.org.in

### ఎన్ఐఈలో...

**ఐసీఎంఆర్- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎపిడెమాలజీలో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 10
- పోస్టులు: ఎల్‌డీసీ, యూడీసీ, అసిస్టెంట్
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- వెబ్‌సైట్: www.nie.gov.in

### ఐఐఐటీఎం గ్వాలియర్‌లో...

**గ్వాలియర్‌లోని ఏబీవీ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (ఐఐఐటీఎం)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 55
- పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
- అర్హతలు: పీహెచ్‌డీ, అనుభవం ఉండాలి
- దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో
- చివరితేదీ: మార్చి 17
- వెబ్‌సైట్: https://iiitm.ac.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- కోర్టు పరీక్షలు- జాగ్రఫి, గ్రూప్స్- జనరల్ నాలెడ్జ్ తెలంగాణ ఉద్యమ చరిత్ర కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# INTER MATHS (1A) MODEL PAPER

## JUNIOR MATHS – IA
## MODEL PAPER - I

**Max. Marks: 75 Time: 3Hrs**

**(I)Very Short Answer Questions: 10x2 = 20Marks**
**(i) Answer All Questions.**
**(ii) Each Question carries Two marks.**

1. If $A = \left\{0, \frac{\pi}{6}, \frac{\pi}{4}, \frac{\pi}{3}, \frac{\pi}{2}\right\}$ and f: A → B is a surjection defined by f(x) = cosx then find B.
2. If $f(x) = \frac{1}{6x-x^2-5}$ then find the domain.
3. Define scalar matrix with example.
4. If $\begin{bmatrix} x-1 & 2 & y-5 \\ z & 0 & 2 \\ 1 & -1 & 1+a \end{bmatrix} = \begin{bmatrix} 1-x & 2 & -y \\ 2 & 0 & 2 \\ 1 & -1 & 1 \end{bmatrix}$ then find the values of x, y, z and a
5. Find the unit vector in the direction of the sum of the vectors. a = 2i + 2j – 5k and b = 2i + j + 3k.
6. Find the vector equation of the line joining the points 2i + j +3k and -4i + 3j – k
7. Find the angle between the planes r. (2i – j + 2k) = 3 and r. (3i + 6j + k) = 4.
8. Prove that $\sin^2\left(52\frac{1}{2}\right)^0 - \cos^2\left(22\frac{1}{2}\right)^0 = \frac{\sqrt{3}+1}{4\sqrt{2}}$
9. If $\tan 20^0 = \lambda$ then show that $\frac{\tan 160^0 - \tan 110^0}{1+\tan 160^0 . \tan 110^0} = \frac{1-\lambda^2}{2\lambda}$
10. If sinh x = 3, then show that $x = \log_e(3+\sqrt{10})$

**(II) Short Answer Questions: 5x4 = 20 Marks**
**(i) Answer any Five Questions.**
**(ii) Each Question carries four marks.**

11. If $I = \begin{bmatrix} 1 & 0 \\ 0 & 1 \end{bmatrix}$ and $E = \begin{bmatrix} 0 & 1 \\ 0 & 0 \end{bmatrix}$ then show that $(aI + bE)^3 = a^3 I + 3a^2 bE$, where I is unit matrix of order 2.
12. a, b, c are non – coplanar vectors. Prove that the following four points are coplanar. –a + 4b – 3c, 3a + 2b – 5c, - 3a + 8b – 5c, - 3a + 2b + c.
13. If $a = 2i + j - 2k, b = i + j, a.c = |c|, |c - a| = 2\sqrt{2}$ then vector c and angle between a×b, c is 30°. Then find $|(a \times b) \times c|$
14. Prove that $\left(1+\cos\frac{\pi}{10}\right)\left(1+\cos\frac{3\pi}{10}\right)\left(1+\cos\frac{7\pi}{10}\right)\left(1+\cos\frac{9\pi}{10}\right) = \frac{1}{16}$
15. Solve $\sqrt{3}\sin\theta - \cos\theta = \sqrt{2}$
16. Prove that $\mathrm{Tan}^{-1}\frac{1}{7} + \mathrm{Tan}^{-1}\frac{1}{13} - \mathrm{Tan}^{-1}\frac{2}{9} = 0$
17. If a: b: c = 7: 8: 9, find cos A : cos B : cos C.

**(III) Long Answer Questions: 5 x7 = 35 Marks**
**(i) Answer any Five Questions**
**(ii) Each Question carries seven marks.**

18. f: A → B, g: B → C be bijection. Then gof : A → C is a bijection.
19. Show that $\forall n \in N, \frac{1}{1.4} + \frac{1}{4.7} + \frac{1}{7.10} + \ldots upto\ n\ terms = \frac{n}{3n+1}$
20. Show that $\begin{vmatrix} 1 & a^2 & a^3 \\ 1 & b^2 & b^3 \\ 1 & c^2 & c^3 \end{vmatrix} (a-b)(b-c)(c-a)(ab+bc+ca)$.
21. x + y + z = 1, 2x + 2y + 3z = 6, x + 4y + 9z = 3 solve this equation by matrix inversion method
22. Find the shortest distance between the lines $r = 6i + 2j + 2k + \lambda(i - 2j + 2k)$ and $r = -4i - k + \mu(3i - 2j - 2k)$.
23. If A, B, C are angles in a triangle, then prove that $\sin A + \sin B + \sin C = 4\cos\frac{A}{2}\cos\frac{B}{2}\cos\frac{C}{2}$
24. If $p_1, p_2, p_3$ are altitudes drawn from vertices A, B, C to the opposite side of a triangle respectively then show that
    (i) $\frac{1}{p_1} + \frac{1}{p_2} + \frac{1}{p_3} = \frac{1}{r}$
    (ii) $\frac{1}{p_1} + \frac{1}{p_2} - \frac{1}{p_3} = \frac{1}{r_3}$
    (iii) $p_1 p_2 p_3 = \frac{(abc)^2}{8R^3} = \frac{8\Delta^3}{abc}$



## JUNIOR MATHS – IA
## MODEL PAPER - II

**Max. Marks: 75 Time: 3Hrs**

**(I) Very Short Answer Questions: 10x 2 = 20Marks**

1. Find the domain of the following real valued function $f(x) = \frac{1}{\log(2-x)}$.
2. If $f : [1,\infty) \to [1,\infty)$ defined by $f(x) = 2^{x(x-1)}$ then find $f^{-1}(x)$.
3. If $A = \begin{bmatrix} 1 & 0 & 0 \\ 2 & 3 & 4 \\ 5 & -6 & x \end{bmatrix}$ and det A = 45 then find x.
4. Construct 3′ 2matrix whose elements are defined by $a_{ij} = \frac{1}{2}|i - 3j|$.
5. If a, b, c are the position vectors of the vertices A, B and C respectively of ΔABC, then find the vector equation of the median through the vertex A
6. If the vectors $-3\bar{i} + 4\bar{j} + \lambda\bar{k}$ and $m\bar{i} + 8\bar{j} + 6\bar{k}$ are collinear vectors, then find vectors λ and m.
7. Find the Cartesian equation of the plane passing through the point (–2, 1, 3) and perpendicular to the vector $3\bar{i} + \bar{j} + 5\bar{k}$.
8. Find the value of $\sin 22\frac{1}{2}^{\circ}$.
9. Prove that $\sin 78^\circ + \cos 132^\circ = \frac{\sqrt{5}-1}{4}$.
10. Prove that $(\cosh x - \sinh x)^n = \cosh(nx) - \sinh(nx)$, for any n ∈ R.

**(II) Short Answer Questions: 5x 4 = 20 Marks**
**(i) Answer any Five Questions.**
**(ii) Each Question carries Four marks.**

11. If the points whose position vectors are $3\hat{i} - 2\hat{j} - \hat{k}, 2\hat{i} + 3\hat{j} - 4\hat{k}, -\hat{i} + \hat{j} + 2\hat{k}$ and $4\hat{i} + 5\hat{j} + \lambda\hat{k}$ are coplanar, then show that $\lambda = \frac{-146}{17}$.
12. Find the adjoint and the inverse of the matrix $A = \begin{bmatrix} 1 & 3 & 3 \\ 1 & 4 & 3 \\ 1 & 3 & 4 \end{bmatrix}$.
13. Find the area of a triangle whose vertices are A(1,2,3) B(2,3,1) and C(3,1,2)
14. Prove that $\sin^4\frac{\pi}{8} + \sin^4\frac{3\pi}{8} + \sin^4\frac{5\pi}{8} + \sin^4\frac{7\pi}{8} = \frac{3}{2}$.
15. If tan (πcosθ) = cot (πsinθ), then prove that $\cos\left(\theta - \frac{\pi}{4}\right) = \pm\frac{1}{2\sqrt{2}}$.
16. Find the value of $Cot^{-1}\frac{1}{2} + Cot^{-1}\left(\frac{1}{3}\right)$.
17. Show that $a^2 \cot A + b^2 \cot B + c^2 \cot C = \frac{abc}{R}$.

**(III) Long Answer Questions: 5x7= 35 Marks**
**(i) Answer any Five Questions**
**(ii) Each Question carries Seven marks.**

18. Let f: A → B be a bijection. The show that $fof^{-1} = I_B$ and $f^{-1} of = I_A$
19. Show that $\frac{1}{1.3} + \frac{1}{3.5} + \frac{1}{5.7} + \ldots + n\ terms = \frac{n}{2n+1}$.
20. Show that Show that $\begin{vmatrix} a-b-c & 2a & 2a \\ 2b & b-c-a & 2b \\ 2c & 2c & c-a-b \end{vmatrix} = (a+b+c)^3$
21. Solve the following simultaneous linear equations by using Guass Jordan Method x – y + z = 9, 2x + 5y + 7z = 52, 2x + y - z = 0
22. If $\bar{a} = \bar{i} - 2\bar{j} + 3\bar{k}, \bar{b} = 2\bar{i} + \bar{j} + \bar{k}, \bar{c} = \bar{i} + \bar{j} + 2\bar{k}$, then find $|(\bar{a} \times \bar{b}) \times \bar{c}|$ and $|\bar{a} \times (\bar{b} \times \bar{c})|$.
23. If $A + B + C = \pi$ then prove that $\cos^2\frac{A}{2} + \cos^2\frac{B}{2} + \cos^2\frac{C}{2} = 2\left[1 + \sin\frac{A}{2}\sin\frac{B}{2}\sin\frac{C}{2}\right]$.
24. If $r_1 = 2, r_2 = 3, r_3 = 6$ and $r = 1$, then prove that $a = 3, b = 4$ and $c = 5$.

**V. DURGA PRASAD**
SENIOR MATHS FACULTY
NANO JUNIOR COLLEGE,
MADHAPUR, HYD
9701105881



## Scholarships

**Scholarship Name 1:** The Doon School Scholarship Examination (DSSE) 2025
**Description:** The Doon School Scholarship Examination (DSSE) is an annual entrance exam conducted by the Doon School, Dehradun, Uttarakhand. The scholarship exam is open to male students entering Class 7 or 8, whose families may find it difficult to pay the school fees.
**Eligibility:** This is open to Indian male students. Applicants must be between 11 to 13 years old as of 30th September 2025. Students must be promoted to Class 7 or 8 in the upcoming academic year.
**Prizes & Rewards:** An opportunity to pursue studies at the Doon School with financial assistance in the form of scholarship.
**Last Date to Apply:** 15-04-2025
**Application mode:** Online and offline via email at admissions@doonschool.com
**Short Url:** www.b4s.in/namasthe/DSSE2
**QR Code:** https://d2w7l1p59qkl0r.cloudfront.net/static/images/scho-media/ the-doon-school-scholarship-examination-dsse-20251739 534341.png